


అర్ధరాత్రి–

అమావాస్య –

శ్మశానం–

నక్కల ఊళలు వినిపిస్తున్నాయి..

ఆ నిశ్శబ్దానికి మామూలు మనిషికి గుండె ఆగిపోవడం ఖాయం.

అర్ధరాత్రి పన్నెండు గంటలవుతూంటే ఊడల మర్రి మొదట్లో గాలి కదిలినట్లయింది. క్రమంగా పది శవాలు పేర్చిన ఎత్తయిన సింహాసనం మీద ఒక ఆకారం ప్రత్యక్ష మయింది.

భయంకరమైన ముందుకు పొడుచుకొచ్చిన కనుగుడ్లు–

మెడలో పేగులు–

వికృతమైన ముఖం–

ముళ్ల కిరీటం–

క్రమంగా కొన్నివేల ఆకారాలు కేకలు నవ్వులు, ఏడ్పులతో కోలాహలం చేస్తూ కిరీటధారి చుట్టూ చేరాయి.

కళ్లలో నిప్పులు కక్కుతూ ఆ నాయకుడు–

'మూడు నెలల క్రితం మన జట్టు నుంచి మందూబాయి తప్పి పోయినా ఒక్కరికీ పట్ట లేదన్నమాట'– అన్నాడు.

మందూబాయి తల్లి చింపిరి జుట్టు పీక్కుంటూ

# స్థానం

## కుమారి ఏ.వి.శేషారత్నం

అరిచింది.

"ఆదుకోడానికో మనిషి కావాలంటే మధ్య తరగతి మార్తాండరావుని చూపించాను దొరా! అంతే నా బిడ్డ జాడలేదు".

అదిరి పడ్డారు అక్కడున్న వాళ్లంతా–

'మార్తాండరావా! అతను ఆదర్శవాది – సకల సద్గుణశీలి. డబ్బులకి మొహం చూసుకునే మధ్య తరగతి వాడిని ఆదుకోడానికిచ్చావా? నువ్వసలు దయ్యానివేనా? మన జాతి నశించి పోవాలనా? ఇలాగయితే ఈ కలికాలం అంతమయ్యే లోగా మన పిశాచ సామ్రాజ్యం విస్తరించదు సరికదా ఊరిచివరి స్మశానాలే మనకు గతి'.

మార్తాండరావు చేతిలో ఓడిపోయిన డైమండ్ రాణి, సిగరెట్టు ధూమ్రాక్షుడు కోపంగా పళ్లు కొరికారు. 'అమ్మా!'– ఎక్కడినుంచో ఓ పిలుపు–

హఠాత్తుగా మందూబాయి అనే పిల్ల పిశాచం మార్తాండరావు భుజాల మీద స్వారీ చేస్తూ ప్రత్యక్షమయేసరికి అందరి మొహాలూ వెలిగి పోయాయి.


ఏనుగులా ఉండే మధ్యతరగతి మార్తాండరావు పీనుగులా అయిపోయి– మందూబాయిని మొయ్యలేక మోస్తున్నాడు నీరసంగా–

## వర్గ పోరాటంలో ఇద్దరు దుర్మరణం!

పమిడి తండ్లవారి పల్లెలో రెండు వర్గాల వారు ఉద్రేకపడి చేతులు చాలక, కర్రలను వాడారట. వాటితో పాటు మరికొన్ని మారణాయుధాలు కూడా వాడారట. తత్ఫలితంగా వోయిద్దరు చనిపోవడం, సుమారు 40 మంది గాయపడడం జరిగిందట.

## పాదరక్షలే ఆహారం!

జపాన్‌కు చెందిన మాయన్‌గషి అనే వో వింతమనిషికి చెప్పులే ఫలహారమట. చెప్పులే భోజనమట. చెప్పులే చిరుతిండట. ఈ తిండిలో అతను సైకిల్ టైర్లు నంచుకుంటాడట. తోలు చెప్పులైనా, హవాయి వయినా సరే ఎంచక్కా కొరుక్కుతిని తృప్తిగా తేనుస్తాడట యీ వాతాపి. గత కొన్నేళ్ళుగా యీయన మామూలు మనుషులు తినే తిండి తిననేలేదట.




## అందాల పిరుదుల పోటీ!

బ్రిటనులో రసిక హృదయులంతా వో వింత పోటీని నిర్వహించారట. ఈ పోటీ వోరకం అందాల పోటీ అట. అందమైన స్త్రీలు వేదిక మీదికి వచ్చి న్యాయ నిర్ణేతల ఎదుట తమ పిరుదుల అందాలను చూపాలట. ఈ పోటీలో వివిధ దేశాలకు చెందిన 108 మంది అంగనలు వచ్చారట. 1981లో అతి రమ్యమైన పిరుదులు కలిగిన జిన్ బ్రిగటాకు ప్రథమ బహుమతి వచ్చిందట. ఆ నాటి నుంచీ యిప్పటి వరకూ ప్రతి యేడు ఎవరికో ఒకరికి ప్రథమ బహుమతి వచ్చినా ఆ "జిన్ బ్రిగటా" పిరుదుల వంటి పిరుదులు కలవారెవరూ లేరని యీ న్యాయ నిర్ణేతలు వాపోయారట–

## ముక్కాడ తీసిన ముద్దు!

1837లో బ్రిటనుకు చెందిన థామస్ సేవర్ లాండ్ అనే ఆయన కరోలిన్ న్యూటక్ అనే వో అందాల భరిణను చూసి ముగ్ధుడై మైమరచి, ఎగిరి వో గంతేసి, చుప్పుక్కునో ముద్దు పెట్టుకున్నాడట పబ్లిక్కున. అతనాపని చేయడంతో చిర్రెత్తిన ఆ వరకాంత లటక్కునాతని ముక్కు నోట చిక్కించుకుని, పుటుక్కున కొరికి, తుపుక్కున వుమ్మేసిందట. ఈ కేసు విచారించిన న్యాయస్థానం ఆ కరోలిన్ చేసిన పని చాలా సమ్మతమైనదే నని తీర్పిచ్చిందట.

## వింత ఆచారం!

ఐరిష్ దేశంలో వో వింత ఆచారం, మూఢనమ్మిక వున్నదట. పెళ్ళయి, సుఖంలేని స్త్రీలు, కొత్తగా పెళ్ళయిన వారూ తమ భర్తలు తమ మీద ఎంతో ప్రీతితో సామర్థ్యంతో తమను సుఖ పెట్టాలంటే తొమ్మిది అర్ధ రాత్రుల వేళ స్మశానానికి వెళ్ళి సమాధిలో వున్న శవాలను రోజుకోటిగా పైకి తీసి, వాటి చర్మాన్ని చిన్న ముక్కనో కొంచెం కోసుకుని తెచ్చి, అది తమ భర్తలు నిద్రపోతుండగా వారి కాలికి కట్టితే ఆ భర్తలు తమకు అనుకూలురై సుఖాన్ని యివ్వ గలరు అనిట ఈనమ్మిక. దీన్నినమ్మే ఆడవారు శవాలు దొరక్క పిల్లల్ని రహస్యంగా ఎత్తుకుపోయి, చంపేసి కూడా యీతతంగం నిర్వహించిన నిదర్శనాలున్నాయట. □




'వీడి నెలా లొంగదీసావు'?

చుట్టూ చేరిన పిశాచాల ప్రశ్నల పరంపరకి కొండమించి రాళ్ళు దొర్లినట్లు నవ్వాడు మందూబాయి.

'ఇతన్ని పేకాట వ్యసనంలోకి దించి సర్వనాశనం చెయ్యాలని నేనెన్నో ఆశలు పెట్టుకుని ఓడిపోయాను దొరా!' – కక్షగా మార్తాండరావును చూపిస్తూ అంది డైమండ్‌రాణి.

ధూమ్రాక్షుడు రింగురింగులుగా పొగ రూపంలో చుట్టుముట్టాడు.

'ఈ మార్తాండరావు చాల కఠినాత్ముడు దొరా! ఇతన్ని వశపర్చుకోవాలని నేను అతని స్నేహితుల ద్వారా వేసిన ప్లాను పాడయింది. స్నేహితులని దూరం చేసుకున్నాడు గాని నన్ను ముట్టలేదు'. – కోపంగా ఉంది ధూమ్రాక్షుడి కంఠం.

'శభాష్ మందూ' విజయం సాధించావన్న మాట మనిషి మీద. అయితే మన నియమాలకు విరుద్ధంగా మానవుడిని ఇక్కడికెందుకు తెచ్చావు?'– నాయకుడు కనుగుడ్లు ఎర్రగా చేసాడు.

మందూబాయి నవ్వు వికటంగా ఆ ప్రదేశమంతా మార్మోగింది.

'దొరా? ఇతను బ్రతికుండీ చచ్చినవాడితో సమానం. రేపో మాపో ఎలాగూ మనలో చేరబోతున్నాడు. మన మాటలు ఇతనికేం వినిపించవుగా'.

'ఇంతకీ ఈ మొండి వాడెలా లొంగాడు?'

కుతూహలం చెలరేగిందక్కడ.

'వీడి స్నేహితుడిని ఆశ్రయించాను ప్రభూ! మాటల గారడీ అతడి ప్రత్యేకత. "మనమీద మనకి విశ్వాసం ఉంటే ఏ వ్యసనమూ మనల్ని ఏం చెయ్యలేదు' అనేట్టు మార్తాండరావుచేత పందెం కాయించాడు.

'మొదటి పెగ్గులో మజా' అని స్నేహితుడు అంటూంటే మార్తాండరావు నన్ను క్రూరంగా చూసి తన కడుపులోని జఠరాగ్నిలో మసి చెయ్యాలనుకున్నాడు. నాకు వణుకు పుట్టింది. నా జీవితం ఆఖరనుకున్నాను. కొన్ని రోజులదాకా మార్తాండరావు కన్పించలేదు.

కాని ఒకరోజు స్నేహితుడు అతని భుజం మీద చెయ్యేసాడు. తట్టుకోలేని అతన్ని చూసి స్నేహితుడు నవ్వాడు. నావైపు చిత్రంగా చూసి మళ్ళీ నన్ను రెండు పెగ్గులుగా కడుపులో దాచేసుకున్నాడు.

నా పంట పండింది. నాలుగు రోజుల కొకసారి వచ్చేవాడల్లా రోజూ బార్‌కి రావడం – ఒక్క క్షణం కూడ నన్ను తాగకుండా ఉండలేక పోవడం – అంతే ఆరోగ్యం పాడయింది. ఎప్పటికప్పుడు 'ఇదే లాస్ట్ పెగ్గు' అనుకునేవాడు– చివరికి పెళ్ళాం పిల్లల్ని పుట్టింటికి పంపేసాడు. ఇల్లు అమ్మేసాడు– ఇపుడితను నా బానిస – నేనెలా చేస్తే అలాగే – ఇతని జీర్ణకోశం నుంచి మెదడు దాకా పాకాను. దొంగతనం కూడ చేయించాను. ఇతని శరీరం యావత్తూ ఇపుడు నా అధీనం– మీరు నా గురించి దిగులు పడకండి. ఎపుడు తల్చుకుంటే అపుడు ఇతని మీద – ఈ భుజాల మీద స్వారీ చేస్తూ క్షణంలో రాగలను.'

మందూబాయి కంఠంలో గర్వం తొణికిసలాడింది.

'మార్తాండరావు చచ్చి పోతేనో?'

'మరో భీమారావు. చండప్రచండుడు లాంటి ఆదర్శాలున్న ఇతనే వశంకాగా లేనిది బలహీన మనస్కులయిన మిగిలిన మనుషులొక లెక్కా?'

రెండు కాళ్ళూ మార్తాండరావు భుజాలచుట్టూ బిగించాడు మందూబాయి. నాయకుడి ముఖం తృప్తితో వెలిగింది.

జైజై నాదాలతో ఆ అర్ధరాత్రి మారుమ్రోగింది. □